# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
9 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




## రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి

- వ్యవసాయానికి టెక్నాలజీని జోడించాలి
- అవగాహన సదస్సులో మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి జూలై 8 (నినాదం న్యూస్):** రైతులు వ్యవసాయ ఆధారిత రంగాల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అందిపుచ్చుకొని ఆర్థిక వృద్ధి సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండవ రోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలోని మల్లారం , మూలకనూరు , ఎల్కతుర్తి మండల కేంద్రం తో పాటు జిల్లుల రైతు వేదికల వద్ద జరిగిన అవగాహన సదస్సుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు సంబంధించిన అంశాలపై వివిధ విభాగాల అధికారులతో కలిసి వారికి దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తుందని ఇప్పటి వరకు లక్ష 50 వేల వరకు ఉన్న రైతులకు పూర్తయిందని వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు ఉన్న వారికి రుణమాఫీ పూర్తవుతుందని తెలిపారు. మరోవైపు ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రాజెక్ట్ పెండింగ్ పనుల కోసం 437 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రాజెక్ట్ పూర్తయి పొలాల్లోకి నీళ్ళు వచ్చేలోపే రైతులు వ్యవసాయేతర రంగాల్లో ఒక -మిగతా 2లో



## అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి




- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- లబ్ధిదారులకు కేటాయించకుంటే పేదలతో ఆక్రమిస్తాం
- సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**కరీంనగర్, ఆగస్టు 8(నినాదం న్యూస్ ):** అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, లేదంటే పేదలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఆక్రమిస్తామని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. ఈరోజు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పద్మనగర్, చింతకుంట శివారులో నిర్మించిన ఇళ్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి -మిగతా 2లో

- వానకు బురద..ఎండకు దుమ్ము
- ధన్వాడ-కాటారం మధ్య అధ్వానంగా రహదారి
- వర్షాకాలంలో మరమ్మతులతో తలెత్తిన సమస్య
- నరకయాతన పడుతున్న వాహనదారులు
- గుత్తేదారు,అధికారుల తీరుపై ఎల్లువెత్తుతున్న విమర్శలు



# ఇదేం దారి బాబోయ్..

**కాటారం, ఆగస్టు 08 (నినాదం న్యూస్):** ఎండకు దుమ్మురేగుతున్న ఆ దారి వానొస్తే బురదమయంగా మారుతుంది. వాహనాలు దిగబడుతున్నాయి. వరుసగా రెండు రోజులు ఎండ కాస్తే దారంతా దుమ్ము తెరలేస్తోంది. ఈ మార్గంలో ప్రయాణించే వారు కొత్తవారైతే ఇదేం దారి బాబోయ్ అంటున్నారు. అలాగని ఇదేదో మారుమూల గ్రామానికి వెళ్లే దారి అనుకోకండి. ఇది ముమ్మాటికి కాటారం-మంథని ప్రధాన రహదారి అంటే నమ్మండి. మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామం ధన్వాడ నుంచి కాటారం మండల కేంద్రం మధ్య నిత్యం వాహనదారులకు నరకం చూపుతున్న ఈ అధ్వానపు దారి మరమ్మతులు ఎప్పుడు పూర్తవుతాయోనంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం నుంచి కొయ్యూరు మధ్య పలుచోట్ల కలిపి ఏడు కిలోమీటర్ల రహదారి పునర్నిర్మాణానికి ప్రభుత్వంరూ.48 కోట్లు మంజూరు చేసింది. ఏడు మీటర్లు ఉన్న రహదారిని 10 మీటర్లకు విస్తరించాలని నిర్ణయించారు. మొత్తం నాలుగు లేయర్లతో రహదారి పునర్నిర్మాచాలని సంకల్పించారు. ఇందులో భాగంగా పాత రోడ్డును తవ్వేసి మొరం పోసిన తర్వాత 200 ఎం.ఎం. కంకర వేయాల్సి ఉంది. తర్వాత 250 ఎం.ఎం వెట్ మిక్స్, మరో రెండు లేయర్లతో బీటీ నిర్మాణం చేయాలి. కాగా గుత్తేదారు గత ఏప్రిల్ లో పనులు చేపట్టారు. ధన్వాడ-కాటారం గ్రామాల మధ్య రహదారి పునర్నిర్మాణ పనులు మొదలెట్టారు. అప్పటికే దెబ్బతిన్న రోడ్డు కంకర,తారు తొలగించారు. పునర్నిర్మాణంలో భాగంగా మొరం పోశారు. ప్రణాళిక లేకుండా తోచినట్లు పనులు చేశారు. వర్షాకాలం వచ్చేలోగా కనీసం కంకర వేసే పనులు పూర్తి చేయలేదు. గుత్తేదారు నిర్లక్ష్యం వల్ల పనులు ఆరంభ దశలో ఉండగా గత జులై నుంచి ఈ దారిలో వాహనదారుల పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. గుత్తేదారు నాసిరకం మొరంపోసినట్లు ఆరోపణలు వస్తుండగా భారీ వాహనాలు రాకపోకలతో దారంతా నాటు వేసే పొలంలా మారింది. పట్ట పగలే వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. బురద దారిలో వాహనాలు దిగబడుతున్నాయి. పత్తి మిల్లు సమీపంలో కొంత దూరం ఒకవైపు తవ్వి ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర సమస్య ఎదురవుతుంది. రెండు వాహనాలు ఎదురుపడితే రోడ్డు దిగే విషయంలో డ్రైవర్లు వాగ్వాదానికి దిగడం -మిగతా 7లో







## పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు


**కొడంగల్ ఆగస్టు 8 నినాదం న్యూస్ :**
కోస్గి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.12 వ తారీఖున స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాలలో సీట్ల ఖాళీల వివరాలు http//tgpolycet.mic.in వెబ్ సైట్ లో తెలుసుకోవచ్చుననీ,అడ్మిషన్ పొందే అభ్యర్థులు అన్ని రకాల ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. పాలీసెట్ అర్హత పొందిన వారు రూపాయలు 5680 మరియు పాలీసెట్ అర్హత పొందని వారు రూపాయలు 6180 చెల్లించాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు ఫోన్ నెంబర్లు జి.ఉమా శంకర్ 9059 671650, బి.సత్యనారాయణ 9963060 336, ఏ మహేష్ 9959 3632 35 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన అన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించండి
### -నామినేషన్ వేసిన కృష్ణంరాజు

**కొడంగల్ ఆగస్టు 8 నినాదం న్యూస్:**

కొడంగల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కృష్ణంరాజు నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఈనెల 10 నుంచి సెప్టెంబర్ 10 వరకు ఆన్లైన్ లో ఓటీపీ ద్వారా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఆన్లైన్ ఎన్నికల్లో పాల్గొని తన గెలుపు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బురగరాజు నివాసములో జరిగిన శుభకార్యంలో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నినాదం న్యూస్) :**
కుతుబుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ బురగ రాజు నివాసములో జరిగిన శుభకార్యానికి డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి హాజరై శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓ బి సి మోర్చ ప్రచార కార్యదర్శి లక్కోజి మురళీకృష్ణ, వెంకటాచారి, బాలకృష్ణ, ఓబుల్ రెడ్డి, భాస్కర్, సిద్ధి రాములు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇస్లావత్ రిహాన్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, ఆగస్టు 8 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి నియోజకవర్గ హైదరాబాద్ కర్మన్ ఘాట్ కు చెందిన ఇస్లావత్ లలిత లక్ష్మణ్ నాయక్ కుమారుడు రిహాన్, నానమ్మ తాతమ్మ ఇస్లావత్ దస్లీ ధర్మానాయక్, అమ్మమ్మ తాతమ్మ దేపావత్ భారతి చంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ సభావట్ దూదు చౌహాన్, తెలంగాణ రాష్ట్ర టైగర్ పాండు నాయక్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, రామావత్ పాండు నాయక్ రామావత్ సాయికుమార్, రామావత్ వసంత్ నాయక్, రామావత్ రూప్ సింగ్ నాయక్, కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండల కేంద్రంలో సఫాయి బందు



**మునగాల,ఆగస్టు 8 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని... సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సఫాయి బంద్ సందర్భంగా సమ్మె సమ్మె నిర్వహించి అనంతరం ఎంపీ ఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిబ్బంది,అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని కరోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగాను , జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలని, అర్హులుగా గుర్తించాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్కరోజు సఫాయి బంద్ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బండారు గురువమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు వాసిమేకల వెంకటేశ్వర్లు, జిపి వర్కర్స్ మండల అధ్యక్షుడు ఎల్ నాగార్జున్, కార్యదర్శి మామిడి వెంకన్న, డి రవి, పి నరసయ్య, ఎన్ గోపిరెడ్డి, జె బజార్,ఎస్ రామారావు, ఎస్ రఘు,శ్రీను, ఎం ముత్తయ్య, మరియమ్మ, నాగేంద్ర,షేక్ సైదమ్మ, ఎం. వెంకట రెడ్డి, రేణుక,రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి....** స్థిరత్వం సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.రైతు రుణమాఫీ రనివారికి వ్యవసాయ అధికారిని కలిసి వివరాలు ఇవ్వాలని తెలిపారు. పొలాల్లో మందులు చల్లడానికి డ్రోన్ మిషన్ లాంటివి వస్తున్నాయి .మారుతున్న కాలానికి అనుగుణంగా మరింత సాంకేతికత జోడించాలి.దేవాదుల నుండి ఆగస్టు 15 తరువాత నీటి విడుదల ఉంటుందని కాలువల మరమత్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు లోన్ల విషయంలో బ్యాంకు వారితో ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. వ్యవసాయం అనగానే వరి,మొక్కజొన్న , పత్తి పంటలు కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటల పై దృష్టి సారించాలనీ అధికారులు సూచించారు. అందులో భాగంగా ఆయిల్ ఫాం సాగు ,డ్రాగన్ పంట ,కూరగాయలు , మామిడి , దానిమ్మ , నిమ్మ , బత్తాయి , జామ, కొబ్బరి ,అరటి పంటల సాగు చేయవచ్చన్నారు. ఈ పండ్ల తోటల కోసం 40 శాతం సబ్సిడీ ఉంటుందని డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సి ,ఎస్టీ లకు 100 శాతం సబ్సిడీ అండగా ,బీసీలకు 90 శాతం ఉంటుందని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఆయిల్ ఫాం సాగులో అంతర పంటల కోసం ఎకరాకు ప్రతి సంవత్సరానికి 4500 ప్రభుత్వం నుండి అందిస్తుందని..ఈసాగు వల్ల మూడున్నర సంవత్సరాల పంట దిగుబడి ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ప్రతి ఎకరాకు 57 మొక్కలు అవసరమవుతాయని పూర్తిగా ప్రభుత్వమే మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందులో అంతర్ పంటల సాగు కూడా చేయవచ్చని దీనికి చీడ పీడలు ఉండవని ,కోతుల బెడద ఉండదని అధికారులు వివరించారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకి ఎకరాకు 64 వేల సబ్సిడీ ఉంటుందని అధికారులు తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ డ్రాగన్ ను ఎక్కువగా వాడుతున్నారని తెలిపారు. బయట మార్కెట్ లో ఒక్క డ్రాగన్ ఫ్రూట్ 120 రూపాయల వరకు ఉందని ఈ పంట ద్వారా మంచి లాభాలను ఆర్జించవచ్చన్నారు. మల్బరీ కి ప్రభుత్వం మంచి ప్రోత్సాహం అందిస్తుందని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని అధికారులు తెలిపారు. ఒకసారి పంట రావడం ప్రారంభమైతే సంవత్సరానికి 7 పంటలు వస్తాయని ఇప్పటికే పంట సాగు చేస్తున్న రైతులు తెలిపారు. దీనికి కోతులు ,అడవి పందుల బెడద ఉండదన్నారు.డైరీలో పిఎంఈజిపి కింద లక్ష రూపాయల నుండి మొదలు 20 లక్షల వరకు యూనిట్స్ ఉంటాయని ఇందులో గేదెలు ,ఆవులు ఉంటాయని రైతులకు 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు కోళ్ళల్లో లేయర్లు , బాయిలర్లు ఏదైనా పెట్టుకోవచ్చన్నారు. దీనికి కూడా సబ్సిడీ వర్తిస్తుందన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 500 గొర్రెలు ,25 పొట్టేల్ల ఒక యూనిట్ గా కోటి రూపాయల వరకు ఉన్న దీనిలో 50 లక్షల వరకు సబ్సిడీ రాగ మిగిలిన దానిని బ్యాంకుల నుండి లోన్ ,కొంత మేర రైతు నుండి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విభాగంలో పందుల పెంపకం కూడా ముఖ్యమైనదని 60 లక్షలు ఉన్న యూనిట్ లో 30 లక్షల వరకు సబ్సిడీ ఉండగా మిగిలిన దానిలో బ్యాంక్ లోన్ , రైతు కొంత మేర చెల్లించాల్సి ఉంటుంది. పశువుల పాక కోసం 100 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని సొసైటీ ల కింద ఉన్న చెరువుల్లో 100 శాతం సబ్సిడీ తో చేప పిల్లలు వేస్తుందని తెలిపారు. సొసైటీ సభ్యులకు 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. చేపల చెరువుల కోసం రెండున్నర ఎకరాల భూమి ఉంటే ప్రభుత్వం ఏడున్నర లక్షల వరకు సబ్సిడి ఇస్తుందన్నారు..ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల భూములు లేవలింగ్ , బోర్లు ఎండిపోకుండా ఫాం పాండ్స్ నిర్మించుకోవచ్చన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మలేరియా , డెంగ్యూ కేసులు రాకుండా నిల్వ నీరు లేకుండా చూడడం తో పాటు ఫీవర్ సర్వే లాంటివి చేస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మైక్రో క్రెడిట్ బ్యాంక్స్ ద్వారా లక్ష రూపాయల నుండి 3 లక్షల వరకు లోన్స్ ఇస్తుందన్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ఇప్పటికే పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామన్నారు. స్కూల్ లకి ఫ్రీ కరెంట్ ,డ్రింకింగ్ వాటర్ ,శానిటేషన్ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల కోసం మల్లారం లో 24, మల్కనూరు లో 18 , ఎల్కతుర్తి లో 15 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు వెల్లడించారు. నవావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ ,డిసిసిబి చైర్మన్ శ్రీపతి రవీందర్ ,మండల స్పెషల్ ఆఫీసర్లు , ఎమ్మార్వోలు ,మండల వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...** గుడికందుల సత్యం మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇందిరమ్మ ఇండ్లు అగ్గిపెట్టె అంత ఉన్నాయి మేము అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి10 సంవత్సరాలు అధికారంలో ఉండి పేదలకు ఇల్లు కేటాయించలేదని ,అందుకోసమే గత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. 2 సంవత్సరాల క్రితం చింతకుంట శివారులో నిర్మించిన 7 బ్లాకులలోని 666 ఇండ్లు 90 శాతం పూర్తయ్యాయని చిన్నచిన్న కారణాల మూలంగా పేదలకు కేటాయించలేకపోయారని అన్నారు. కొన్ని ఇండ్లు నిర్మించి వదిలేయడం మూలంగా తాగుబోతులకు, వ్యభిచారులకు, అసాంఘిక కార్యకాల పాలకు అడ్డాగా మారాయని కొన్ని ఇండ్లు కిటికీలు అద్దాలు పగిలి, చిరుజల్లులకే శిథిలావస్తకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై దృష్టి పెట్టి తక్షణమే పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించాలని,లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి ఆక్రమిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో అనేకమంది పేదలకు ఇండ్లు ఇండస్ తరాలు లేవని ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వము 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు కేటాయిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. పేదలు సంపాదించిన డబ్బులలో ఇంటికిరాయిలు, పిల్లలకు ఫీజులు, హాస్పిటల్ ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పేదలపై దృష్టి సారించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, నగర కమిటీ సభ్యులు పున్నం రవి, పుల్లెల మల్లయ్య,జీ.తిరుపతి నాయకులు గాజుల కనకరాజు డబిల్ కర్ శ్రీకాంత్,రత్నం సురేష్, కోయ్యడ అనిల్,సన్నీ, రాముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రాల ఆవిష్కరణ



**అల్వాల్, ఆగస్టు 8 (నినాదం న్యూస్):** ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయకార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి అన్నారు.గురువారం రోజు ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి గురువారం నుంచి శ్రావణ శుద్ధ పౌర్ణమి వరకు 15 ఆగస్టు 2024 నుండి 19 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి తెలిపారు .ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 15వ తేదీ గురువారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్వీక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును.16 వ తేదీ శుక్రవారం లిగరుడ హెూమం17వ తేదీ శనివారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం లిస్వామివారి కళ్యాణ మహెూత్సవంలి నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 18వ తేదీ అదివారం సుదర్శన హెూమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు.19వ తేదీ సోమవారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు,ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్ , మాజీ ధర్మ కర్తలు బి రత్నకర్ రావు ,పి గణేష్ , సానాది శంకర్, భక్తులు తోరణాల సంజయ్ గుప్త, రాజేష్ గౌడ్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యతగా చేపట్టాలి




**భూపాల పల్లి, ఆగస్ట్ 8 నినాదం న్యూస్ :** తెలంగాణల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ చల్ల మధుసూదన్ ఆదేశాల మేరకు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న మహాదేవపూర్ మరియు పలిమెల మండలాల్లోని అన్ని గ్రామాలలో రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ వైద్య ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ అంగన్వాడి వివిధ శాఖలు కలిసి సంయుక్తంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమములో భాగంగా మహాదేవపూర్ మండలం ఎంపీడీవో వెంకటేశ్వర్లు అంబటిపల్లి గ్రామంలో సందర్శించి గ్రామాల వీధి వీధిన తిరుగుతూ గ్రామంలో ఉన్న వ్యర్థాలు తొలగించాలని మరియు నీటి నిలువలు ఉన్న ఏరియాలో కలియ తిరుగుతూ నిలువ నీటిలో స్ప్రేయింగ్ చూపించడం జరిగింది. గ్రామపంచాయతీ వ్యర్థాల బండి వచ్చినప్పుడు మాత్రమే వ్యర్థాలను వేయాలి అప్పటివరకు మీరు రోడ్డుకు ఇరువైపులా కానీ మీ సమీప ప్రాంతాలలో వేయకూడదు అలాగే నీటి నిల్వలు ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ కానీ కిరోసిన్ వంటనూనె వాడి పడేసిన ఇంజన్ ఆయిల్ కానీ వేసినట్లయితే దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని గ్రామస్తులకు పారిశుద్ధ్యం అవగాహన కల్పించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనాజి అంబటిపల్లి గ్రామంలో ఉన్నటువంటి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ పిల్లలకు సీజనల్ వ్యాధులకు కీటక జనిత వ్యాధులపై అవగాహన మరియు ధోమ జీవిత చరిత్రను వివరిస్తూ దోమ నాలుగు దశలక వృద్ధి చెందుతూ 1 బ్రీడ్ గుడ్డు దశ 2 లార్వాదశ 3 ప్రౌఢ దశ 4 దోమగా ఎదుగుతుంది. 1బ్రెడ్ 2లార్వాడ 3 ప్రౌడ ఈ దశలలో నీటిలో మాత్రమే బ్రతుకుతుంది. చివరగా దోమగా ఎదిగిన తర్వాత గాలిలో ఎగురుతూ మన రక్తం త్రాగుతూ ఆహారంగా తీసుకుంటు బ్రతుకుతుంది. ఈ దోమ కాటు వలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా అలాంటి వ్యాధులు రావటం వలన చలితో కూడిన జ్వరం తీవ్రమైన తలనొప్పి శరీరంపై దద్దుర్లు కీళ్ల నొప్పులతో వచ్చే జ్వరం ఏనుగు కాలును పోలిన పాదాలతో ఉండడం లాంటివి ఈ చిన్న దోమ కాటు ద్వారా వస్తాయని పిల్లలకు అవగాహన కల్పించారు మన చిన్న నిర్లక్ష్యంతో ఇన్ని రకాల ఇబ్బందుల గురించి కనుక దోమలను పుట్టకుండా చేసినట్టుంటే కుట్టకుండా ఉంటాయి అవి పుట్టకుండా ఉండాలంటే గుడ్డు దశలోనే అరికట్టాలి అందుకు మనం చేయవలసిందిగా వారంలో రెండు రోజులు అనగా మంగళవారం మరియు శు క్రవారం ప్రత్యేక డ్రైడే మలుచుకొని మీ ఇంట్లో ఉన్న ఎండలో డ్రమ్ములు గోలలు లాంటివి మంగళ శుక్రవారంలో శు భ్రంగా కడుక్కొని నీటిని నింపుకున్నట్లయితే బుద్ధి చెందడానికి అవకాశం లేకుండా పోతుంది అవునా మన వంతు బాధ్యతగా ఇందులోని వారికి చెబుతూ మీ ఇరుగుపొరుగు ఇండ్లలో వారికి కూడా దోమ వలన కలిగే నష్టాలను గురించి వివరించాలని విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యతగా స్వీకరించి ఆచరించాలని వివరించారు. ఎంపీ ఓ ప్రసాద్ హెల్త్ సూపర్వైజర్ మాశూక్ అలీ, జి.సమ్ము హెల్త్ విజిటర్ సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎంలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్లు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ మలేరియా నివారణకు పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలి



**అల్వాల్, జూలై 8( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ దనము -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు గురువారం అల్వాల్ సర్కిల్ 134 డివిజన్ హరిజన బస్తీ దోబీ ఘాట్ వద్ద నాళాలు పరిసర ప్రాంతాలలో శు భ్రపరిచారు పరిసరాల ప్రాంతాలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, డిసి శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటారు. స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి నరసింహారెడ్డి, అల్వాల్ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంతి ఏఈ లక్ష్మి, వెంకటేష్, రాజు, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్ ,యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, గిరి, రఘు రజు ,కాలనీ వాసులు. కార్మికులు పాల్గొన్నారు

# ఎస్.టి.యు మునగాల మండల అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక





**మునగాల,ఆగస్టు 7(నినాదం న్యూస్):** మునగాల మండల ఎస్.టి.యు మునగాల మండల అధ్యక్షులుగా కంచుగంటి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా సత్తూరి బిక్షంను నియమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు,బంధం వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, విద్యారంగ పరిరక్షణలో ఎస్.టీ.యు సంఘం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.. వారి ఎన్నిక పట్ల మునగాల మండల కేంద్రానికి చెందిన జిల్లా నాయకులు ఎర్ర.అంజన్ రెడ్డి,ఇతర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పథకంలో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



**మల్లాపూర్, ఆగస్టు 08 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు, ఇతర కూలీల జీవనోపాధికి ఉపాధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. వారి కుటుంబ పోషణ దీని ద్వారానే సాగుతోంది. పనిచేసిన కూలీలకు సకాలంలో బిల్లులు అందక నిత్యవసర ఖర్చులకు అప్పులు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి అని టిఆర్ఎస్ తాజా మాజీ వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడు కాటిపెల్లి రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కాలు లేని యువకుడికి ఆర్థిక సహాయం అందించిన మునగాల యూత్

**మునగాల,ఆగస్టు 7 (నినాదం న్యూస్):**



మునగాల మండల కేంద్రానికి చెందిన యువకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోపి అనే కాలు లేని యువకుడికి గురువారం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అంద జేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... కృష్ణాజిల్లా నందిగామ మండలానికి చెందిన చెందిన గోపి అనే వ్యక్తి వివాహాది, తదితర కార్యక్రమాలకు వంట పని చేసేందుకు వెళుతుండేవాడు... ఒకరోజు అనుకోకుండా వంట పాత్రలు కాలు మీద పడడంతో కాలు పూర్తిగా విరిగిపోయింది. కుటుంబ సభ్యులు పట్టించుకోక పోవటంతో వైద్య ఖర్చులకు నగదు జమ చేయుటకు సాయం కోసం కలిసిన వాళ్ళని సాయం కోరుతూ.... మండల మండల కేంద్రాన్ని ఆశ్రయించాడు.... రోజువారి కార్యక్రమంలో భాగంగా మునగాల యువకులకు గోపి తారసపడ్డాడు.... వెంటనే ఆరోగ్య, వైద్య ఖర్చుల గురించి వారికి వివరించి వారిని సాయం అందించాలని కోరాడు... వెను వెంటనే ఆ మిత్రులు తమ తమ స్నేహితులకు గోపి పరిస్థితి గురించి వివరించారు... విని వెంటనే కొంతమంది యువకులు చేతి ఖర్చులకోసం తమ తమ తల్లిదండ్రులు ఇచ్చిన కొంత, కొంత పైకాన్ని జమ చేసి మొత్తం 7వేల రూపాయల నగదును జమ చేసి హుటాహుటిన గోపికి అందజేశారు. ఈ సందర్భంగా మునగాల యూత్ సభ్యులు మాట్లాడుతూ.... చిన్న సాయమైన... పెద్ద మనసుతో చేయాలి.... సాయం ఎంత అని కాదు.... సమస్యకు స్పందించే గుణం కావాలన్నారు.

# ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 08(నినాదం న్యూస్ )** ఎస్సీ వర్గీకరణ న్యాయమైందని, ఇది ఒక సామాజిక అంశమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ రావు హర్షం వ్యక్తం చేశారు. గురు వారం రోజున ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.1994లో 20 మంది తో ప్రారంభమైన ఈ ఎమ్మార్పీఎస్ ఉద్యమం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో చైతన్యం తీసుకు వచ్చిందని, దీనికి




ముఖ్య కారణం మందకృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా పోరాడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ పై తీర్పునిచ్చిన నేపథ్యంలో మాదిగలకు ఆగస్టు 1న స్వాతంత్రం వచ్చినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీకి ఉమ్మడి ఆదిలాబాద్ లోని మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నారాయణ, ఏముర్ల పోశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయున్ని కోల్పోయాం.. చిన్ననాటి మిత్రునికి సంతాపం

**మునగాల,ఆగస్టు 8(నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని స్టేజి తాడువాయి దగ్గర గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన పెరంబదూర్ రామకృష్ణ అలియాస్ మెడికల్ షాప్ రాంబాబు మరణించారు... గురువారం రాంబాబు చిన్ననాటి మిత్రులు స్థానిక వాసవిభంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి మిత్రులు మాట్లాడుతూ...1978 వరకు మాతోపాటు పదో తరగతి వరకు విద్యను అభ్యసించారని... అనంతరం కూడా మా స్నేహాన్ని కొనసాగిస్తూ.... మాకు సలహాలు సూచనలు ఇవ్వడంతో తలలో నాలుకల మెలిగే వాడని.... సొంత ఊరు తాడువాయిని వదిలి



మునగాల మండల కేంద్రంలో మెడికల్ షాపు ఏర్పాటు చేసుకొని... వివిధ మందుల వినియోగం.... వైద్య సూచనలు మండల ప్రజల అందిస్తూ అందరికీ సుపరిచితులై అందరి మనసులో మంచి పేరు సంపాదించుకొని ఆకాల మరణం చెందడం మాకు అత్యంత బాధాకరం... ఒక మంచి ఆత్మీయున్ని కోల్పోవడం నిజంగా అత్యంత బాధా కరం.... రాంబాబు చూపిన మార్గంలో పయనిస్తూ.... వారి కు టుంబ సభ్యులకు వెన్ను దన్నుగా నిలు స్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్ఎం పీలు, పీఎంపీలు, వివిధ రాజ కీయ పార్టీల నాయకులు, సన్నిహితులు శ్రేయోభిలాషులు రామకృష్ణ చిత్రప టానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.రామ కృష్ణ చిన్ననాటి మిత్రులు ఓరుగంటి రవి,ఉప్పుల మట్టారెడ్డి,జెట్టి వీరారెడ్డి, రెణబోతు అప్పిరెడ్డి, తోట రమేష్, డి.సత్యనారాయణ, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల ద్వారానే రైతు సమస్యల పరిష్కారం

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్**

**జమ్మికుంట,ఆగస్టు 8(నినాదం న్యూస్):** ఐక్య ఉద్యమాలు, పోరాటాల ద్వారానే రైతు సమస్యలు పరిష్కార అవుతాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తన రైతుల సంఘం రాష్ట్ర సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీని ఉద్దేశించి మాట్లాడా రు. దేశంలో రైతు ఆత్మహత్యలు ప్రతి ఏటా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మోడీ ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించడం లేదన్నారు. రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడం మూలంగా పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని, స్వామినాథన్ కమిషన్ సిఫార సులు అమలు చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. కార్పొరేట్ , బహుళజాతి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుం దన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తెస్తే రైతాంగం పెద్ద ఎత్తున 13 నెలల పాటు ఆందోళన పోరాటాలు




నిర్వహించి, మూడు నెలల చట్టాలను వెనక్కి కొట్టారని గుర్తు చేశారు. దేశంలోనే గుర్తుండిపోయే చారిత్రాత్మ కమైన పోరాటంగా అభివర్ణించారు. వ్యవసాయం రైతుకు లాభసాటి అయ్యే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధివిధానాలు రూపొందించాలన్నారు. విత్తన ఉత్పత్తి రైతుల సంఘం నూతన కమిటీ రాష్ట్రవ్యాప్తంగా విత్తన రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయ నం చేసి, రైతులను ఐక్యం చేసి సమ స్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం పలు తీర్మానాలు చేశారు

1) పంట నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలి.

2) ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలి. ప్రతి రైతు కుటుంబానికి ఒక ఉద్యోగం, 20 లక్షల పరిహారం చెల్లించాలి.

3)జర్మినేషన్ టెస్టు రైతుల ముందే చేయాలి. ఎలాంటి కటింగులు పెట్టకూడదు.

4) ఉత్పత్తి ఒప్పందం కంపెనీ రైతులతో చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలి. 5)విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

6) సమగ్రమైన రైతు రక్షణ చట్టం చేయాలి.

7)రైతుల నుండి సేకరించే విత్తనాలకు శాస్త్రీయంగా ధర నిర్ణయించి అమలు చేయాలి.

8) నకిలీ విత్తనాలను అరికట్టాలి. అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

10) విత్తన రైతుకు సాంకేతిక సలహాలు,వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలి. 11)ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించాలి. విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం కంపెనీలే చెల్లించాలి.

12) విత్తన రైతులకు శాస్త్రవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇప్పించాలి. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలి. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా నాయకులు శీలం అశోక్, గుండేటి వాసుదేవ్, కాగిత లింగారెడ్డి, బి రాజు,అశోక్ రెడ్డి, రాజిరెడ్డి,యుగంధర్, మల్లయ్య, తిరుపతి, శోభన్, లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

**నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక**

విత్తనోత్పత్తి రైతుల సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్ గా వర్ణ వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులుగా చల్లారపు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, బాసిర సంపత్ రావు,చెలు పూరి రాము, వి.చంద్రమౌళి, రమాదేవి, రాయిశెట్టి రమేష్ లు ఎన్నికయ్యారు.

# ఆరు గారంటీ పథకాల దరఖాస్తు దారులకు శుభవార్త



**అల్వాల్, ఆగస్టు8 (నినాదం న్యూస్):**
ఆన్లైన్ లో కనిపించని దరఖాస్తు దారులకఆరు గారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకొన్న తర్వాత కూడా ఆన్లైన్ లో దరఖాస్తు మిస్సింగ్ కావడం వల్ల నష్ట పోయిన ప్రజల కోసం, సవరణ సమయం తో సాఫ్ట్వేర్ ను ఓపెన్ చెయ్యాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్లపాలి ని కలిసి వినతి పత్రం అందజేశారు.వీరి డేటా ను ఇప్పుడు ఆన్లైన్ లో అప్డేట్ చేసి ఇది వరకు అప్లై చేసిన కాగితం ఉండాలి ,అప్లై చేసిన తర్వాత కూడా ఆన్లైన్ లో వారి వివరాలు లేక పోవడం వల్ల అనేక మంది పథకాలు రాక నష్ట పోతున్నారని ఆయన అన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్లపాలి వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# మత రాజకీయాలు విద్వేషాలకు దారి తీస్తాయి : జె.జె. సామ్యూల్ సన్



**మునగాల,ఆగస్టు 8(నినాదం న్యూస్) :**
బిజెపి పార్టీ మత రాజకీయాలు చేసి విద్వేషాలకు పురుడు పోతుందని జిల్లా క్రిస్టియన్ మైనారిటీ మీడియా కన్వీనర్, కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కోర్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ జె.జె. సామ్యూల్ సన్ అన్నారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బిజెపి పార్టీ మత విద్వేషాలను సృష్టిస్తూ... దేశంలో నివసిస్తున్న మైనారిటీలకు రక్షణ లేకుండా చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య లౌకిక దేశంలో మత స్వేచ్ఛ ఉన్నదనే విషయం బిజెపి పార్టీ మరిచిపోయిందని, భారత రాజ్యాంగం ఆర్టికల్ 25-28 ప్రకారం ఎవరి మతాన్ని వారు స్వేచ్ఛగా ప్రకటన చేసుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. పరమత సహనం కావాలనే సిద్ధాంతాన్ని కూడా తుంగలో తొక్కి దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ మత రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీలకు వక్ఫ్ బోర్డు ఒక ఆయువుపట్టు లాంటిదని, ముస్లిం మైనార్టీల మీద బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమేనని అన్నారు. వక్ఫ్ బోర్డులో సవరణలకు తీసుకొచ్చిన చట్టాన్ని క్రిస్టియన్ మైనార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఒక ముస్లిం వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర వ్యక్తులను బోర్డులో తీసుకోవడం ముస్లిం నాయకుల నాయకత్వాన్ని వ్యతిరేకించడమేనని అన్నారు. ఇప్పటికైనా బిజెపి పెద్దలు గ్రహించి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల క్రైస్తవ నాయకులు ఎం.రాజేష్, జె.సమూయేలు, ఇ. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగరాజ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 నినాదం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు, కోడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డికి హైదరాబాదులోని వారి నివాసంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రంగరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల బొకేతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బుద్ధారం గండినీ టూరిజం హబ్‌గా మార్చుకుందాం

### ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు పూర్తయిన సర్వేలు : ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 (నినాదం న్యూస్):** రానున్న కాలంలో గోపాల్పేట మండలం బుద్ధారం గండి ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మార్చుకుందామని... ఇప్పటికే బుద్ధారం గండిలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కోసం భూ సర్వే పూర్తయిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం గండి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం కమిటీ సభ్యులకు శాలువాలు పూలమాలలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గండి ఆంజనేయస్వామి ఆలయం రానున్న కాలంలో టూరిజం హబ్ గా మారబోతుందని అందుకు పర్యాటక శాఖ నుంచి ఇప్పటికే రెండు కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు త్వరలోనే హరిత హోటల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి నీ వేదమంత్రాలతో ఆశీర్వదించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండి శ్యామ్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 8 (నినాదం న్యూస్):** మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై శాలు కప్పి. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణారెడ్డి, మండవ శివకుమార్, లోవ కుమార్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కోదాడ,ఆగస్టు 8 (నినాదం న్యూస్):** ఇంటి దూలానికి ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై సురబి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం వెల్దండకు చెందిన జీలకర్ర రమేష్ (45) 15 సంవత్సరాల క్రితం చిలుకూరు మండలంలోని బేతవోలుకు వచ్చి జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం 7 గంటలవుతున్నా అతను తను అద్దెకుంటున్న గది తలుపులు తీయకపోవడంతో ఇంటి యజ మాని ఎం.కోటమ్మకు అనుమానం వచ్చి కిటికిలోంచి చూశారు. రమేష్ దూలానికి ఉరి వేసుకోవడాన్ని గమనించిన ఆమె పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలు కొట్టి మృతదేహాన్ని శవపరీక్ష కోసం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి వెల్దండలో భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కొడుకు వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ సఫాయిల సమ్మె


- ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి
- ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేసిన కార్మికులు
- డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇంచార్జ్ ఎంపీడీవోకి అందజేత




**కోదాడ, ఆగస్టు 8 (నినాదం న్యూస్):** ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామంటూ ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని కోరుతూ అనంతగిరి మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవర ణలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ఈ ధర్నాలో పాల్గొని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లా డుతూ... గత కొంతకాలంగా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కనీస సదుపాయాలు కల్పించడంలో కూడా ప్రభుత్వ విఫలమైందని దుయ్యబట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మి నెంట్ చేయాలి. కారోబార్ బిల్ కలెక్టర్ను పంచాయతీ సహాయ కార్య దర్శులుగా నియమించాలి. పంచాయితీ సిబ్బంది కి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి,11వ పిఆర్సి లో నిర్ణయించిన మిమం బేసిక్ రూ. 19,000/లను వేతనంగా చెల్లించాలి. ఆలోపు జీ.ఓ.నెం. 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరీల వారిగా వేతనాలు రూ 15,600/-లు నిర్ణయించాలి. జీ.ఓ.నెం. 51ని సవరించాలి. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేయాలి. పి.ఎఫ్, ఈఎస్ఐ, ప్రమాధ భీమా, గ్రాట్యుటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారాలు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలనుఅమలు చేయాలి. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే రూ. 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోవిడ్లను తక్షణ రద్దు చేయాలని కోరుతూ ఇంచార్జ్ ఎంపీడీవో సుష్మాకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో సుష్మ మాట్లాడుతూ....తప్పనిసరిగా మా పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరిస్తామని, వినతి పత్రంలో పొందుపరిచిన మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పంచాయతీ కార్మికుల డివిజన్ అధ్యక్షులు గుండు సురేష్, అనంతగిరి మండల అధ్యక్షులు దేగ హను మంతరావు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కాటారంలో గంజాయి మూఠా అరెస్ట్





**కాటారం ఆగస్టు 08 నినాదం న్యూస్ :** కాటారం మండల కేంద్రంలో నిషే ధిత గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కాటారం పోలీస్ స్టేషన్ లో ఇంచార్జ్ సీఐ రామచందర్ రావు గురువారం వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం కాటారం పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు కొందరు వ్యక్తులు అక్రమంగా నిషేధిత గంజా యి రవాణా చేస్తున్నట్టు పక్క సమాచారంతో కాటార%శీ% ఎస్సై మ్యాక అభినవ్ మరియు సిబ్బంది తో కాటారం మండలం లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో ఆదివారంపేట మూల దగ్గర ఉదయం 5:00 గంటలకు మాటు వేసి దుర్గం నంద కిషోర్ తన వెంట తెచ్చిన నిషేధిత గంజాయి ఇస్తుండంగా కాటారం పోలీస్ చాకచక్యంగా పట్టుకున్నారు. దుర్గం నంద కిషోర్ కాటారం. జగజంప్పుల విష్ణు బయ్యారం. పెద్ది నిఖిల్ రాజ్ కొత్తపల్లి. కడారి కార్తీక్ కాటారం. మారుపాక రిశ్వంత కాటా రం. మెరిజాల రోహిత్ కాటారం. జక్కు రాజేష్ ఎర్రగుంటపల్లి. వారి నుండి 1.8 కేజీల నిషేధిత గంజాయి పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి నిషేధిత గంజాయి ని లావుడ్య సిద్దు భూపాలపల్లి. దగ్గర రూ.36,000/- ఇచ్చి 1.8 కేజీల గంజాయి తీసుకున్నట్లు దుర్గం నంద కిషోర్ విచారణలో ఒప్పుకున్నారు. అనంతరం వారిని పోలీస్ కస్టడీ లోకి తీసుకొని చట్ట ప్రకారంగా వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని సీఐ రామచందర్ రావు తెలిపారు. యువత గంజాయి విక్రాయాలు, రవాణా లాంటి వాటికి పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇంచార్జ్ సీఐ రాంచందర్ రావు, ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. యువత గంజాయి కి దూరంగా వుండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక పై ఎప్పటి కప్పుడు నిఘా ఉంచాలని సూచించారు... యువత గొడవల జోలికి వెళ్లి అనవసరంగా కేసుల పాలై జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు.. శాంతి భద్రతలకు విఘతం కలిగేలా వ్యవహారిస్తే కేసులతో పాటు రౌడీ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్. కానిస్టేబుల్స్ లక్మిరాజం, హరికుమార్, జంపన్న, సాంబశివరావు, లవన్, నరేష్, హోంగార్డు తిరుపతి పాల్గొన్నారు .

## షెడ్యూల్ కులాలకు ప్రభుత్వం వెంటనే ఉపాధి కల్పించాలి



**చింతపల్లి, ఆగస్టు 8 (నినాదం న్యూస్):** షెడ్యూల్ కులాలకు ప్రభుత్వ వెంటనే ఉపాధి కల్పించాలని ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఏర్పుల యాదగిరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యా లయంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ ఎండి.అర్షద్‌కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఎస్సీ కుటుంబానికి 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ చేవెళ్ల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గాధరి జంగయ్య, ఓ బి సి.సెల్ కార్యదర్శి ఎన్నం శేఖర్,జిల్లా నాయకులు మాసని సైదులు, బీజేవైఎం.మండల అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్, నీలా కార్తీక్, సిరమోని రాజు,గంగల వెంకటయ్య, మొగిలమోని మల్లేష్,గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాబృందం ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన




**బెల్లంపల్లి ఆగస్టు 8 (నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళా బృందం బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద ఆత్మహత్యలు మూఢనమ్మ కాలపై బుధవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అసాంఘిక దురాచారాలు,గంజాయి,సైబర్ నేరాలపై గాన, నృత్య ప్రదర్శనలతో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సిఐ మాట్లాడుతు ప్రతీ ద్విచక్ర వాహనాదరుడు లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా హెల్మెట్ కచ్చితంగా ధరించాలని సూచించారు. ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి బాటలో నడవాలని తెలిపారు. ఏదైనా ఆపద సమయంలో మహిళలు100కు డయల్ చేయాలని లేదా షీ టీం ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల గోడును పట్టించుకునే వారెవరు..



**-ప్రభుత్వాలు మారిన ఆదివాసీల బ్రతుకులు మారడం లేదు...**
**-ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడసం భీం రావ్**

**బెల్లంపల్లి ఆగస్టు 8 (నినాదం న్యూస్):** ఆగస్టు 9ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివాసుల గోడు అనే అంశంపై గురువారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడసం భీం రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసిల చట్టాలను,హక్కులను కుట్రపూరితంగా కాలరాస్తున్నాయని అన్నారు,బిజెపి ప్రభుత్వం 2022 సంవత్సరంలో అటవీ సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చి ఆదివాసులకు అడవి మీద హక్కులు లేకుండా చేసి అడవి సంరక్షకులైన ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టి అడవులను కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధంగా చట్టం చేసిందని అన్నారు,ఈ చట్టం వలన ఆదివాసీల మనుగడనే ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. 40శాతం ఉన్న ఆదివాసి గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించి వారి అభివృద్ధికి నిధులు కేటాయించాలని చట్టం ఉన్నప్పటికీ జిల్లాలో ఇప్పటికీ అలాంటి గ్రామాలను గుర్తించకపోవడం శోచనీయమని అన్నారు. పోడు సాగుదారుల పైన అటవీ శాఖ అధికారులు జులుం ప్రదర్శిస్తు,వారు నారు పోసి వేసిన పంటలను కూడా ధ్వంసం చేస్తు ఆదివాసీలపై అక్రమ కేసులు పెట్టి ట్రాక్టర్లను సీజ్ చేసినా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వారికి ఆదివాసుల పైన ఎలాంటి మమకారం ఉందో అర్థమవుతుందని అన్నారు. చట్టం ప్రకారం అర్హత కలిగి ఉన్న సాగుదారులకు కూడా హక్కు పత్రాలు ఇవ్వకపోగా అటవీశాఖ అధికారులు వారిని వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆదివాసి గూడాలలో రోడ్డు మురికినీటి కాలువలు కరెంటు లేక కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఆదివాసీలకు సరైన విద్య,వైద్యం ఈ ప్రభుత్వాలు అందించకపోగా వారిలోని మూఢనమ్మకాలను పెంపొందిస్తున్నాయని వారి అభివృద్ధికి ఏమాత్రం కూడా ఈ ప్రభుత్వాలు పాటుపడడం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బాల రాజన్న,ఎర్మ పున్నం,సామాజిక న్యాయవేదిక నాయకులు రంగు రాజేశం,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆత్రం శ్రావణ్,సిడం సమ్మక్క,మర్సల వంల్లేశ్వరి, బానాదక్క, తలండి ముత్తయ్య,మాధవి,భీమేష్,పద్మ,ఆత్రం రాజు వివిధ గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# ఇదేం దారి బాబోయ్..

**మొదటి పేజీ తరువాయి....** నిత్యం కనిపిస్తోంది. 20 రోజులుగా వరుసగా వర్షాలు కురుస్తుండటంతో బురద సమస్య కొనసాగుతోంది. భూపాలపల్లి-గోదావరిఖని, కరీంనగర్- కాళేశ్వరం మధ్య ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కాగా దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో దారి వాహనదారులకు ప్రత్యక్ష నరకం చూపిస్తోంది.

**ఎండకు పొగమంచులా దుమ్ము**

కాటారం- ధన్వాడ మధ్య వర్షానికి బురదగా మారుతున్న దారి ఎండ కాస్తే దుమ్ము రేగుతోంది. వరుసగా వాహనాలు వెళితే పొగ మంచును తలపించేలా దుమ్ము తెరలేస్తోంది. భారీ వాహనాల వెనుక వెళ్లే ఆటో, ద్విచక్ర వాహన దారులు దుమ్ముకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దారి కనిపించలేనంత దుమ్ముతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో అటు బురద..ఇటు దుమ్ముతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారు నాశరకం మొరం పోశారని ఆరోపిస్తున్నారు. ఎండాకాలంలో పనులు ప్రారంభించినా కనీసం కంకర వేయడం పూర్తి చేయలేదని గుత్తేదారు తీరుపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లోపం పైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. గుత్తేదారు ప్రణాళిక లేకుండా పనులు చేయడం వల్ల సమస్య తలెత్తిందని వాహనదారులు, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**బొగ్గు లారీల ఓవర్ లోడ్ తో సమస్య**
**-అవినాశ్, ఆర్అండ్ బి ఏఈ**

ధన్వాడ- కాటారం మధ్య రహదారి నిర్మాణ పనులు ఆరంభ దశలో ఉన్నాయి. నాసిరకం మొరం పోసినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదు. బొగ్గు టిప్పర్లు ఓవర్ లోడుతో రాకపోకలు సాగించడం వల్ల దారి పోసిన మొరం, కంకర కుంగి పోయి బురదగా మారుతుంది. వర్షానికి దెబ్బతిని సమస్యగా మారుతుంది. 2025 మార్చి వరకు రహదారి నిర్మాణం పనులు పూర్తి కావాల్సి ఉంది.

# పచ్చదనం పెంపొందించి పర్యావరణాన్ని కాపాడుదాం



**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 7 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం పెంపొందించి పర్యావరణాన్ని కాపాడుదామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని 5 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాదేశం. అందులో మొదటి రోజు వ్యర్థాల తొలగింపు, రెండవ రోజు దోమల నివారణ చర్యలు, మూడవరోజు చెరువుల సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు , నాల్గవ రోజు నాలాల పరిశుభ్రత, ఐదవ రోజు వన మహోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారావు 125 డివిజన్ గాజులరామారంలో మున్సిపల్ అధికారులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులను భాగస్వామ్యం చేసి ప్రత్యక్షంగా వారికి మన పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో కళ్ళ కట్టేలా చూపించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి నరసింహారావు, 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు , జిహెచ్ఎంసి అధికారులు , పారిశుధ్య కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయకుడి కమిటీ అధ్యక్షులుగా హిరాసింగ్ నాయక్



**మహేశ్వరం, ఆగస్టు 8 (నినాదం న్యూస్) :** మైసిగండి పెద్ద వినాయకుడు కమిటీ అధ్యక్షులు హీరాసింగ్ నాయక్ ఆధ్వర్యంలో పెద్దలందరి సమక్షంలో 2023 వ గత సంవత్సరం మన మైసిగండి పెద్ద వినాయకుడి లడ్డు వేలం రూ.5 లక్షలు పాటలో భక్తితో వినాయకుడి లడ్డు దక్కించుకున్న మైసిగండి మాజీ సర్పంచ్ రామావత్ తులసిరాం నాయక్ , 2024 ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ ఒక నెల ముందుగానే లడ్డు వేలం పాట డబ్బులు రూ.2 లక్షలు మైసిగండి పెద్ద వినాయకుడు సన్నిధిలో ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ కోసం పెద్దలందరి సమక్షంలో డబ్బులు ఇవ్వడం జరిగింది. వారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు:-జటవత్ రమేష్, రాందాస్, యాదిగిరి, రవి, తులసిరాం, రాము, బోజీ శంకర్, సుధీర్, చందు, నరి,గ్రామ పెద్దలు:-జటవత్ జవహర్ లాల్ నాయక్, రెడ్డి నాయక్, రామావత్ పందు నాయక్, అమృ నాయక్, శేఖర్ గౌడ్, ఆర్.కె, రాజా, శివ, మూడవత్ రవి, పత్య నాయక్, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**-మంథని సీఐ రాజు.**



**మంథని ఆగస్టు 8. నినాదం న్యూస్:** గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ రాజు హెచ్చరించారు. గురువారం మంథని లో బెల్టు షాపుల నిర్వహకులకు సీఐ రాజు నిర్వహించారుమంథని మండలంలోని వివిధ గ్రామాల బెల్ట్ షాపుల నిర్వాహకులతో మంథని సీఐ రాజు ఎస్ఐ వెంకటకృష్ణ తో కలిసి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాలలో కిరాణా షాపులు నిర్వహిస్తూ, కిరాణా షాపు ముసుగులో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని మా దృష్టికి వచ్చిందని అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహించడం వలన గ్రామాలలోని యువత మద్యానికి మరియు చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నటువంటి బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని, లేకపోతే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎవరినైనా వదిలిపెట్టేది లేదని, వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఉదయం 6 గంటల లోపు నుండే బెల్ట్ షాపులు ప్రారంభిస్తున్నారని అర్ధరాత్రి దాటిన మందు ప్రియులకు అమ్ముతున్నారని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దుబాసి రమేష్ పాల్గొన్నారు.